క్లుప్తంగా

విద్యుత్‌షాక్‌తో యువకుడికి గాయాలు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన పానగంటి శ్రావణ్ విద్యుత్ షాక్ తగిలి అస్వస్థకు గురైయ్యాడు. శ్రావణ్‌ను జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. శ్రావణ్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎల్‌సీ తీసుకున్నప్పటికీ విద్యుత్ సరఫరా చేసి ప్రమాదానికి కారకులైనా వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెక్కుల పంపిణీ



వెంకటాపురం(ఎం): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సీతక్క గురువారం పంపిణీ చేశారు. పాలంపేటకు చెందిన బొమ్మ పూర్ణచందర్‌కు రూ.60 వేలు, రామాంజాపూర్ గ్రామానికి చెందిన గాదె నర్సయ్యకు రూ12,500, జవహర్‌నగర్ గ్రామానికి చెందిన జమునకు రూ.25,000, విరగాని సదానందానికి రూ.22,500 వేల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బై రెడ్డి బాగ్‌వాన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దేవేందర్, మాజీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు ఉన్నారు.

కుల వివక్ష నిర్మూలనకు పోరాటం



ఎస్ఎస్‌తాడ్వాయి: కుల వివక్ష నిర్మూలన కోసం పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. డాక్టర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ రనదివే వర్ధంతిల సందర్భంగా సామాజిక న్యాయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండలంలోని కాటాపూర్ సామాజిక న్యాయ పాదయాత్రను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. కనీస వేతనాలు అమలు, రిజర్వేషన్ల రక్షణ కోసం ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చివేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నామని శంకర్, సత్యనారాయణ, నర్సింగరావు, సమ్మక్క, రమాదేవి, సుధారాణి, ఎట్టి నరేష్, నిర్మల, కృష్ణా, కవిత, యాకయ్య పాల్గొన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలి

వాజేడు: పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించిన తరువాతనే తునికాకు సేకరణ చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2016 నుంచి 2021 వరకు రూ.200 కోట్ల తునికాకు బోనస్ డబ్బులు కార్మికులకు ఇవ్వాల్సి ఉందన్నారు. పెండింగ్ డబ్బులను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సూడి కృష్ణారెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, దబ్బకట్ల లక్ష్మయ్య, కొప్పుల రఘుపతి తదితరులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయండి

వెంకటాపురం(కె): మండలంలో ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ అడ్డూరి బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలెంవాగు ప్రాజెక్టు కాల్వల్లో ఉపాధిహామీ పథకం నుంచి పూడికతీత పనులను నిర్వహించాలని అన్నారు. వేసవి కాలంలో మండలంలోని అన్ని పంచాయతీల్లోని గ్రామల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని అన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



టేకుమట్ల: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చిట్యాల: నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ సుమన్ అధ్యక్షతన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నిరుపేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోఎక్కడ లేని విధంగా ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, స్థానిక సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు రాజ్‌మహ్మద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి.

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందిస్తుందని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) టోర్నమెంట్ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. క్రికెట్ క్రీడలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొందాల్ల స్వామి, తౌటం నవీన్, చింతల సుమన్, పెరుమాండ్ల రవీందర్‌గౌడ్, తోట్ల ఐలయ్య, పిట్ట సురేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్

టేకుమట్ల: ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటు వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అలాగే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలను చూసి పక్క రాష్ట్రాల ప్రజలు తెలంగాణ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి పాల్గొన్నారు.



చిట్యాల: క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే

'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. గురువారం పాసిగడ్డతండాలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో కంటి చూపు సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేసి అద్దాలు అందిస్తుందని అన్నారు. అలాగే అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి మందులు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా రజిత రాజు నాయక్, డాక్టర్ జ్యోత్స్న, వైద్య సిబ్బంది నవీన్, దివ్యభారతి, ఏఎన్ఏం సుగుణ, స్వరూప, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పుట్టమధును సన్మానిస్తున్న నాయకులు

మహదేవపూర్: మండలంలోని కాళేశ్వరంలో గల అన్నదాన సత్రానికి పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు రూ.5లక్షలు విరాళం అందించిన సందర్భంగా మున్నూరుకాపు మండల అధ్యక్షుడు సాగర్ల రాజు మండలకేంద్రంలో ఘనంగా సన్మానించారు. అన్నదాన సత్రానికి విరాళం అందించడం ఎంతో గర్వకారమణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు జక్కు రాకేష్, మున్నూరు కాపు కుల పెద్దలు పోతా వెంకటస్వామి, సర్పంచ్ శ్రీపతి బాపు, టౌన్ ప్రెసిడెంట్ రాకేష్, కారంగుల బాబురావు, తిప్పిరి రవి, నాయకులు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి, గీతాబాయి, చల్లా తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్, సల్మాన్ ఖాన్, యూత్ ప్రెసిడెంట్ గ్రంథాలయం డైరెక్టర్ మహేష్, జవ్వాజి తిరుపతి, సూరారం సర్పంచ్ రేవల్లి రాజశేఖర్, శీలం లక్ష్మణ్, వివిధ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి

కాటారం: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీఆర్‌ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ అన్నారు. కాటారం మండలం దేవరాంపల్లికి చెందిన యువత గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను యావత్తు దేశ ప్రజలు గమనించి బీఆర్‌ఎస్ పాలన దేశమంతటా కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల సందర్శన



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చిట్యాల: మండలంలోని ఆదర్శ పాఠశాల, కాకతీయ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లల్లో 6 నుంచి 9వ తరగతులకు జరుగుతున్న పరీక్షలను డీసీఈబీ సెక్రటరీ చంద్రశేఖర్, అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య గురువారం సందర్శించినారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. టైం టేబుల్ ప్రకారంగా పరీక్షలు నిర్వహించాలని. రోజువారిగా సబ్జెక్టును పరిశీలించి విద్యార్థులకు అందజేయాలని సూచించారు. పరీక్షల్లో అవకతవకలు జరిగితే హెడ్మాస్టర్లు బాధ్యత వహించవల్సి ఉంటుందని, ప్రైవేటు స్కూల్స్ అయితే పాఠశాల అనుమతి రద్దు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్, ప్రధానోపాధ్యాయులు ఎస్.రఘుపతి, రాజ్ మహమ్మద్ ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడులు నిర్వహిస్తున్న సిబ్బంది

కాటారం: మండలంలోని గంగారం, మల్హర్ మండలం రఘువయ్యపల్లిలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు గురువారం నిర్వహించారు. గుడుంబా తయారు చేసి రవాణా, విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ ప్రశాంతి, ఎస్సై గంగాధర్ తెలిపారు. రెండు గ్రామాల్లో 900 లీటర్ల బెల్లంపానకం స్వాధీనపర్చుకొని తయారీ సామగ్రిని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. నలుగురు తయారీదారులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా విక్రయించిన, తయారు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ కానిస్టేబుళ్లు వెంకటరాజు, కోటేశ్వర్, విమల పాల్గొన్నారు.

వైభవంగా కారుకొండ సడాలమ్మ జాతర



కారుకొండ సడాలమ్మ పడిగలతో పూజారులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని భూపతిపూర్ గ్రామంలో కారుకొండ సడాలమ్మ జాతరను ఎట్టి వంశస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శనివారం గంగా స్నానంతో మొదలైన జాతర మూడోవ రోజు గురువారం రాత్రి సడాలమ్మను గుట్ట నుంచి పూజారులు సంప్రదాయ పూజ కార్యక్రమాలతో డోలివాయిద్యాలతో తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. కారుకొండ సడాలమ్మను గద్దెపైకి తీసుకువస్తున్న క్రమంలో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. గద్దెలపై కొలువుదీరిన కారుకొండ సడాలమ్మకు శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించనున్నారు. పూజా కార్యక్రమంలో ప్రధాన పూజారి ఎట్టి ప్రకాష్, భుజంగరావు, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, పూజారులు ఎట్టి సారయ్య, కృష్ణారావు, వెంకటేష్, మల్లయ్య, బచ్చలి వెంకటేష్, తల్లడి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ రాంబాబు తాటి మల్లయ్య, బడే రాజు, మైపతి సంతోష్, అరుణ్, మోహన్ రావు, గోపాల్ రావు, శ్రీనివాస్, రమేష్ చిట్టి, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

టేకుమట్ల(రేగొండ): ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ని రేగొండ మండలంలోని లింగాల క్రాస్ వద్ద స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. లింగాలలో వాహనాల తనిఖీ చేస్తుండగా చిట్యాల మండలం, జూకల్ గ్రామంలోని మహేందర్‌కు చెందిన ఇసుక ట్రాక్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకుడా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ భూక్య తిరుపతి, గజనాల మహేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

కాంగ్రెస్ నాయకులు తరలిరావాలి

మల్హర్: రాహుల్‌గాంధీపై ప్లారమెంట్‌లో అనర్హత వేటు వేసినందుకు మంచిర్యాల జిల్లాలో నేడు(శుక్రవారం)సీఎల్పీనేత బట్టి విక్రమార్క నిర్వహించే ఒక్క రోజు సత్యగ్రహ దీక్షకు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొయ్యూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దీక్షకు మద్దతుగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు హాజరుకానున్నట్లు వెల్లడించారు. మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న నారాయణరెడ్డి

కాటారం: మండలంలో పోస్టుమార్టం (మార్చురి) గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. పోస్టుమార్టం గది లేకపోవడంతో మహదేవపూర్ వెళ్లి ఇబ్బందిపడాల్సి వస్తుందని మంత్రికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు నారాయణరెడ్డి తెలిపారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకుమట్ల(రేగొండ): నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిరుద్యోగుల మార్చ్ వాల్ పోస్టర్‌ను మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చిన అనంతరం లీక్ చేసి ముఖ్యమంత్రి కుటుంబం డబ్బులు దండుకుందని ఆరోపించారు. అభ్యర్థులకు ఒక్కోక్కరికీ రూ.లక్ష నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చిల్లర రాకీయాలు చేయడం దిక్కుమాలిన చర్య అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. ఈ నెల 15న వరంగల్‌లో నిరుద్యోగుల మార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతన నిశీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలసాని తిరుపతి రావు, నాయకులు పెండెల రాజు, మల్లయ్య, విక్రమ్, రాకేష్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా గురువారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై అరుణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఎండాకాలం నేపథ్యంలో పనులకు వెళ్లేవారు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై–2 శివకుమార్, సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి.

టేకుమట(రేగొండ): సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రేగొండ మండలంలోని గూడెపల్లిలో మేము సైతంలో భాగంగా సీసీ కెమెరాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లోని కూడలిలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడే వ్యక్తులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. అలాగే వ్యాపారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలకు తావులేకుండా ఉండవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ విరాళాన్ని ఎస్సైకి అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ముస్లింలు

మహాముత్తారం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయలంలో తహసీల్దార్ మాధవికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు గురువారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ముస్లింల కోసం మసీదు ప్రార్థన మందిరం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, సాలార్‌బేగ్, ఇంతియాజ్‌బేగ్, పాషా, నయూం, ఇలియాస్, సాజీత్, గౌస్ తదితరులు ఉన్నారు.

శ్రీపాదరావు సేవలు మరువలేనివి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పలు మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో శ్రీపాదరావు వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీపాదారావు చేసిన సేవలను కొనియాడారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి సాధకుడన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, పలు మండలాల అధ్యక్షులు చిన్నన్న, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

– కాటారం, కాళేశ్వరం, మహాముత్తారం, పలిమెల, మల్హర్, మహదేవపూర్



కాటారం: పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మల్హర్: కొయ్యూరులో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పలిమెల: శ్రీపాదరావు చిత్రపటం వద్ద నివాళులస్తున్న నాయకులు



కాళేశ్వరంలో..



మహాముత్తారంలో..



మహదేవపూర్‌లో..